క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

తరిగొప్పుల: స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న వాచ్‌ఉమెన్, స్వీపర్(స్కావెంజర్) పోస్టులకు కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీచేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్‌ఓ గోవిందు రజిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాచ్‌ఉమెన్ పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణత, స్వీపర్ (స్కావెంజర్) పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని సూచించారు. రెండు పోస్టులకు రూ.9,750 వేతనంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. తరిగొప్పుల మండలానికి చెందిన అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఈనెల 13వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా పాఠశాలలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. ఇతర వివరాలకు 9701892112, 9701688383 నంబర్లను సంప్రదించవలసిందిగా పేర్కొన్నారు.

కేజీబీవీలో స్వీపర్ పోస్టుకు..

చిల్పూరు: మండలంలోని రాజవరం గ్రామ సమీపంలోని కేజీబీవీ బాలికల విద్యాలయంలో స్వీపర్/స్కావెంజర్ పోస్టు ఒకటి ఖాళీగా ఉందని, కాంట్రాక్టు పద్ధతిలో చేరదలుచుకునే వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎస్‌ఓ సోని తెలిపారు. మండలానికి చెందిన 7వ తరగతి ఉత్తీర్ణులైన మహిళలు ఈనెల 13వ తేదీ 4 గంటల లోపు పాఠశాలలో దరఖాస్తులు అందజేయాలని, వేతనం రూ.9,750 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

అసిస్టెంట్ కుక్..

దేవరుప్పుల: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిన అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారి పి.సుకన్య తెలిపారు. మండలానికి చెందిన మహిళలు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండి తమ దరఖాస్తుతో ఈ నెల 13వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు కస్తూర్బా హాస్టల్‌లో అందజేయాలని, ఎంపికైన వారికి నెలకు రూ. 9,750 వేతనం ఇస్తామన్నారు. మరిన్ని వివరాలకు 81069 16027 సెల్ నంబరుకు సంప్రదించాలని సూచించారు.

డీఎస్సీ వాయిదా వేయాలి



జనగామ: డీఎస్సీ వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా కేంద్రం నెహ్రూ పార్కు వద్ద నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో మోకాళ్లపై నిల్చొని ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని, అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు ఇచ్చిన హామీని విస్మరించాడన్నారు. రాజు, దినేష్, అన్వేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

కోమల్లలో పశువుల చోరీ

రఘునాథపల్లి: మండలంలోని కోమల్ల శివారులో ఓ రైతుకు చెందిన ఆవు, లేగ దూడ, కోడెలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన సంఘటన గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మంద రాములు బుధవారం సాయంత్రం జాతీయ రహదారి పక్కన ఉన్న తన పాకలో పశువులను కట్టేసి ఇంటికి వెళ్లాడు. గురువారం ఉదయం పాక వద్దకు వెళ్లిన రాములుకు పశువులు కనిపించక పోవడంతో అపహరణకు గురైనట్లు గుర్తించి తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. చుట్టుపక్కల గాలించినా పశువుల జాడ లేక పోవడంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు. రూ.లక్ష విలువగల పశువులను దొంగిలించిన దుండగులను గుర్తించి న్యాయం చేయాలని బాధిత రైతు రాములు కోరారు.

ఎల్‌ఓసీ అందజేత



నర్మెట: మండలకేంద్రానికి చెందిన ప్రజ్ఞాపురం యాదగిరి అనారోగ్యంతో గత కొంత కాలంగా హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చొరవ తీసుకుని వైద్యఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. 1.25 లక్షల ఎల్‌ఓసీని గురువారం బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధికార ప్రతినిధి బైరగోని అంజయ్య, ఎస్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ బాల్‌సింగ్, మండల మహిళా అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి, కిసాన్ సెల్ అధ్యక్షుడు చెవుల పరశురాములు, టౌన్ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, నాయకులు జహంగీర్‌రెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో ఇద్దరికి తీవ్రగాయాలు

చిల్పూరు: వీధి కుక్కల దాడిలో ఇద్దరు గాయాలపాలయ్యారు. మండలంలోని కృష్ణాజీగూడెంలో ఈఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్ సత్యం బస్టాప్ వద్ద కూర్చుంటుండగా వీధికుక్క ఒక్కసారిగా అతని చేతిని కొరకడంతో చిటికెనవేలు సగం తెగిపడింది. అలాగే కాళ్లపై కరిచింది. అదే సమయంలో ద్విచక్రవాహనంపై వచ్చిన మల్లేషం కుక్కను తరిమేందుకు ప్రయత్నించగా అతడిపై దాడి చేసి గాయపరిచింది. కుక్కల బెడదను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆలయాల పనుల్లో వేగం పెంచాలి

● పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి: ఆలయాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం కలెక్టర్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ఇంటాక్ సంస్థ అధినేత ప్రొఫెసర్ పాండురంగారావు సమక్షంలో అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బమ్మెర పోతన ఆలయంలో విగ్రహం ఏర్పాటు, పోతన స్మారక మందిరం పనులు రెండు నెలల్లో పూర్తి చేయాలని, ఈ ప్రాంత ప్రజలకు అక్షరాభ్యాసం కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు. పోతన ఆడిటోరియం పనులు 80 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులపై దృష్టి పెట్టి త్వరగా చేపట్టాలని అన్నారు. బమ్మెరను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడం, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం ఆనందంగా ఉందన్నారు. ఇదిలా ఉండగా.. కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు పోతన స్మారక మందిరాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ డీఎస్ వెంకన్న, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ నాగేంద్రరావు, ఈఈ హుస్సేన్, డీఈ జీవన్‌కుమార్, హౌసింగ్ ఈఈ దామోదర్‌రావు, పురావస్తు శాఖ అధికారి శంకర్, జిల్లా అధికారి వెంకటరెడ్డి, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, ఏఈ సమంత తదితరులు పాల్గొన్నారు. బమ్మెర గ్రామంలో నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష అనంతరం ఎమ్మెల్యే మొక్క నాటారు.

అర్హులకు డబుల్ బెడ్రూం ఇళ్లు

పాలకుర్తి టౌన్: అర్హులకు డబుల్ బెడ్రూం ఇళ్లు అందజేస్తామని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం స్థానిక తహసీల్‌లో ఏర్పాటు చేసిన సంక్షేమ, అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గతంలో 318 మంది లబ్దిదారులను ఎంపిక చేయగా.. వారికి త్వరలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. మిగతా ఇళ్లను లబ్దిదారులకు కేటాయించేందుకు గ్రామ సభల ద్వా రా ఎంపిక చేస్తామని చెప్పారు. సీజనల్ వ్యాధుల విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశించారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందజేస్తున్న నోడల్ అధికారి రాజేందర్

జనగామ రూరల్: బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని అధికారులు అన్నారు. గురువారం ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా జనగామ డివిజన్ పరిధిలోని ఇండస్ట్రియల్ ఏరియాలో వారు పర్యటించారు. ఉత్తర్‌ప్రదేశ్‌కి చెందిన పలు కుటుంబాల 8 మంది పిల్లలను గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం సమీపంలోని అంబేడ్కర్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో వివిధ తరగతుల్లో చేర్పించారు. కాగా, విద్యార్థులకు హెచ్‌ఎం రమేశ్, నోడల్ అధికారి రాజేందర్ పాఠ్యపుస్తకాలు, స్కూల్‌యూనిఫాం, స్టేషనరీ అందజేశారు. ఈ ఆపరేషన్ ముస్కాన్‌లో జనగామ ఎస్సై తిరుపతి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కుమారస్వామి, బాలాజీ, అలీ, విద్య, లక్ష్మి, శ్రీనివాస్, ప్రణయ్, రంజిత్‌కుమార్, మనోజ్‌కుమార్, తబస్సుమ్ పాల్గొన్నారు.

కోర్టు ఎదుట న్యాయవాదుల నిరసన



కోర్టు వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

జనగామ రూరల్: సిద్దిపేట, వరంగల్, భద్రాచలంలో న్యాయవాదులపై జరిగిన దాడులు, పోలీసుల అవమానకర చర్యలు, అక్రమ కేసులను నిరసిస్తూ గురువారం విధులు బహిష్కరించి కోర్టు ఎదుట ఆందోళన చేపట్టారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రరుషి మాట్లాడుతూ.. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని నినదించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్.సిద్దులు, జాన్‌రెడ్డి, నాగరాజు, శ్రీరాం శ్రీనివాస్, కె.శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణస్వామి, యగంధర్, సిద్ధిరాములు, రామకృష్ణ, రాజశేఖర్, సత్తయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన నాయీబ్రాహ్మణ నాయకులు



స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల్లి వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు గురువారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి నాయీబ్రాహ్మణుల సమస్యలను విన్నవించారు. నాయీబ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వంలో రెండు కార్పొరేషన్ చైర్మన్ పదవులను కేటాయించాలని తదితర అంశాలను స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొలిపాక సతీశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల వెంకటస్వామి, గౌరవ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, విజయగిరి సమ్మయ్య, రాజమల్లు, అశోక్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

జనగామ రూరల్: ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పెన్షనర్ల సమస్యలు పరిష్కారించాలని పెన్షనర్ల సంఘం రాష్ట్ర బాధ్యుడు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ రిజ్వాన్ బాషాకు వినతి పత్రం అందజేశారు.

కిషన్‌రెడ్డిని కలిసిన నాయకులు

జఫర్‌గఢ్: కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని హైదరాబాద్‌లో మండలానికి చెందిన బీజేపీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

కేంద్ర మంత్రిని..

జనగామ: కేంద్ర హోంశాఖ సహాయ మాత్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకుని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి సిద్దులు, బల్ల శ్రీనివాస్ గురువారం ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

బండి సంజయ్ జన్మదిన వేడుకలు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లిలో బీజేపీ జిల్లా నాయకుడు కుమ్మం సతీష్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ నేత, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పార్టీ శ్రేణులకు స్వీట్లు పంపిణీ చేశారు.

గ్రామాభివృద్ధికి 'అస్నాల' తపన చిరస్మరణీయం

దేవరుప్పుల: గ్రామాభివృద్ధి కోసం అస్నాల శ్రీనివాస్‌జీ నిరంతర తపన చిరస్మరణీయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం రాత్రి మండలంలోని కడవెండిలో మాజీ సర్పంచ్ అస్నాల శ్రీనివాస్ వర్ధంతి పురస్కరించుకొని స్మారక స్తూపానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

ఆర్థికసాయం

పాలకుర్తి టౌన్: చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని పెనుగొండ రేష్మకు గురువారం మోక్షధామ ఆశ్రమం గురువు విజేతానందస్వామి రూ. 20 వేల సాయం అందజేశారు.

పేద విద్యార్థికి..

దేవరుప్పుల: కడవెండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బోనగిరి శ్రావణి బాసర ట్రిపుల్ ఐటీ నందు సీటు సాధించిన క్రమంలో కుటుంబ ఆర్థిక స్థితిగతులను చూసిన మర్యాల రమేష్ దాతృత్వంతో రూ.10 వేల నగదును డీఈఓ రాము చేతుల మీదుగా గురువారం అందించారు.

రేషన్ బియ్యం పట్టివేత

రఘునాథపల్లి: మండలంలోని గోవర్ధనగిరిలో అక్రమంగా ఆటోలో తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై నరేష్ గురువారం తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గోవింద్ రాజు గోవర్ధనగిరిలో 4 క్వింటాళ్ల రేషన్ బియ్యం కొనుగోలు చేసి చిల్పూరు మండలం రాజవరానికి ఆటోలో తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉత్తమ సేవలకు ప్రశంసలు





జఫర్‌గఢ్/దేవరుప్పుల: ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్య శాఖలో ఉత్తమ సేవలందించిన పలువురికి కలెక్టర్ రిజ్వాన్ బాషా ప్రశంసా పత్రాలు అందజేశారు. జఫర్‌గఢ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విష్ణు, దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి ఉప ఆరోగ్య కేంద్రం ఎంపీహెచ్‌డబ్ల్యూ టి.దేవేంద్ర ప్రశంసా పత్రాలు అందుకున్నవారిలో ఉన్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ హరీశ్‌రాజ్, డీసీహెచ్‌ఎస్ సుగుణాకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయాలి

పాలకుర్తి: వరి పంటను వెదజల్లే పద్ధతిలో సాగు చేయడం వల్ల లాభదాయకంగా ఉంటుందని జిల్లా వ్యవసాధికారి బి.వినోద్‌కుమార్ అన్నారు. గురువారం విస్నూరులో వెదజల్లే విధానంతో సాగు చేసిన బర్ల యాకయ్య పొలాన్ని ఏడీఏ ఆజ్మీరా పరశురాములతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు పలు సూచనలు చేశారు. ఏఓ ఎం.వెంకటేష్, రైతులు బాలగాని కుమార్, రాములు, జనార్దన్, రాజు తదితరులు ఉన్నారు.

పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపాలి

జఫర్‌గఢ్: పోటీ పరీక్షలో విద్యార్థులు ప్రతిభను చూపాలని మండల నోడల్ ఆఫీసర్ ఎండీ పర్వేజ్ కోరారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పోస్టర్ మేకింగ్ అనే అంశంపై విద్యార్థులకు పోటీ పరీక్ష నిర్వహించారు. అనంతరం పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

యాసిడ్ ఆనవాళ్లు లేవు

తరిగొప్పుల: పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని శివరాత్రి ఇందు తాగిన వాటర్‌లో ఎలాంటి యాసిడ్ ఆనవాళ్లు లేవని పాఠశాల ప్రత్యేక అధికారిని గోవిందు రజిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘటనకు సంబంధించి మండల మెడికల్ ఆఫీసర్ రాగలత పాఠశాలకు చేరుకుని విచారణ చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థిని తాగిన వాటర్ బాటిల్‌ను పరిశీలించగా ప్రత్యేకమైన ప్లాస్టిక్ వాసన వచ్చిందే తప్ప యాసిడ్ ఆనవాళ్లను గుర్తించలేదన్నారు.

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం



జనగామ రూరల్: గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయమని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శామీర్‌పేట, పెంబర్తి, యశ్వంతాపూర్, సిద్దెంకి, ఓబుల్‌కేశవాపూర్, గోపిరాజుపల్లి, వడ్లకొండ గ్రామాల్లో ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, సర్వాల నర్సింగరావు, డాక్టర్ రాజమౌళి, బుచ్చిరెడ్డి, అంబాల ఆంజనేయులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



జనగామ/ దేవరుప్పుల/చిల్పూరు/కొడకండ్ల/పాలకుర్తిటౌన్/స్టేషన్‌ఘన్‌పూర్/లింగాలఘణపురం: బీసీ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నూతి శ్రీకాంత్ గౌడ్‌ను కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు గురువారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో బీసీ గణన చేపట్టి సామాజిక న్యాయం చేసే దిశలో ప్రభుత్వం యోచించి అనుబంధ శాఖలను సత్వరమే ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నాయకులు లొక్కుంట్ల ప్రవీణ్, పులి గణేష్, గిరగాని క్రాంతికుమార్‌గౌడ్, కాడబోయిన గణేష్, గుడి వంశీధర్‌రెడ్డి, కార్తీక్‌గౌడ్, వీర్యాలు, కండ్లకోలు బాలరాజు, రాజశేఖర్, నాగారాజు, బస్వగాని అనీల్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే పల్లా జన్మదిన వేడుకలు



జనగామ: మొక్క నాటుతున్న ఎమ్మెల్యే పల్లా, పక్కన ప్రజా ప్రతినిధులు, నాయకులు

జనగామ/తరిగొప్పుల/చిల్పూరు/బచ్చన్నపేట/స్టేషన్‌ఘన్‌పూర్/రఘునాథపల్లి: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు ఆయా వార్డులు, మండలాల పరిధిలో కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే పలు చోట్ల రక్తదాన శిబిరాలు, అన్నదానాలు, మొక్కలు నాటడం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్‌రెడ్డి, బాల్దె సిద్ధిలింగం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, కౌన్సిలర్లు పగిడి పాటి సుధసుగుణాకర్‌రాజు, వాంకుడోత్ అనిత, బాల్దె కమలమ్మ గుర్రం భూలక్ష్మి నాగరాజు, ముస్త్యాల దయాకర్, రాకేష్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మసిఉర్ రెహమాన్, సేవెల్లి మధు, ఉల్లెంగుల సందీప్, తిప్పారు విజయ్, సలీం, బాల్దె ఆంజనేయులు తదితరుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి మొక్కను నాటారు. అంతకు ముందు ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కాగా, పల్లా జన్మదినం పురస్కరించుకుని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్, ఎండీ మాజీద్, రఘు ఠాకూర్, కొలనుపాక శివరాజ్, ఎండీ ఫయాజ్, మదూరి రాజు ఆధ్వర్యంలో పేషెంట్లకు పాలు, పండ్లు, బ్రెడ్ అందించారు. కాగా, పార్టీ శ్రేణులు చిల్పూరు, బచ్చన్నపేట మండలాల్లోని బుంగులు వేంకటేశ్వరస్వామి, కొడవటూర్ సిద్ధేశ్వర ఆలయాల్లో పల్లా జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పింగిళి జగన్మోహన్‌రెడ్డి, చిలువేరు లింగం, అంకం రాజారాం, వారాల రమేష్, జనగాం యాదగిరి, కేశిరెడ్డి రాకేష్‌రెడ్డి, ఉద్దెమారి రాజ్‌కుమార్, బొడిగం చంద్రారెడ్డి, పులిగిళ్ల పూర్ణచందర్, వెంకట్‌రెడ్డి, కృష్ణంరాజు, మాచర్ల గణేష్‌గౌడ్, ఆకుల కుమార్, పసునూరి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

'టీసీల పేరుతో అక్రమ వసూళ్లు'



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో చదువు పూర్తి చేసిన విద్యార్థులకు టీసీలు ఇచ్చేందుకు పాఠశాలల యాజమాన్యాలు రూ.1,000 నుంచి రూ.2,000 వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారని బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జ లకావత్ చిరంజీవినాయక్ ఆరోపించారు. ఈ మేరకు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో విద్యాశాఖ మండల నోడల అధికారి కొమురయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పలు ప్రైవేట్ పాఠశాలలు వ్యాపార కేంద్రాలుగా మారాయని, నోటు పుస్తకాలు, బుక్స్, యూనిఫారాలు, టైలు, బెల్టులు అంటూ విద్యార్థులను నిలువు దోపిడి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం, జనసేన నాయకులు కొలనుపాక శరత్‌కుమార్, మునిగాల పవన్, బొంకూరి మహేష్, రంజిత్ పాల్గొన్నారు.

మహిళా సంఘం భవనానికే 4 ప్లాట్లు కేటాయించాలి

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామంలోని సర్వే నంబరు 398, 399లోని 4 ప్లాట్లను మహిళా సంఘం భవనం కోసమే కేటాయించాలని బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ నాయకులు, మహిళా సంఘాలు సమావేశం నిర్వహించాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టించేందుకు 3 ఎకరాల భూమిని కొనుగోలు చేసిందన్నారు. అందులో 100 ప్లాట్లు చేసి 8 ప్లాట్లు గ్రామ అవసరాల కోసం కేటాయించిందని తెలిపారు. అనంతరం 4 ప్లాట్లలో ఆరోగ్య ఉప కేంద్రం భవనం నిర్మించగా మరో 4 ప్లాట్లు మహిళా సంఘం భవనం నిర్మాణానికి కేటాయించడంతో పాటు ఇటీవల రూ. 10 లక్షలు మంజూరు కూడా చేశారన్నారు. ఆ ప్లాట్లలోనే మహిళా సంఘం భవనం నిర్మాణానికి ఏక గ్రీవ తీర్మానం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు సాదం ఆటోభీమన్న, సాదం రాజేందర్, శ్రీనివాస్, మచ్చ మల్లేషం, రామరాజు, పుట్ట కిరణ్‌రెడ్డి, మల్లం రవీందర్, గద్ద కుమార్, సాదం శ్రావణి, శైలు, కొరిపెల్లి రాజహంస తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే సందర్శనలు



దేవరుప్పుల: వీధిని పరిశీలిస్తున్న నాయకులు

దేవరుప్పుల: గ్రామీణ ప్రాంత సమస్యల పరిష్కారం కోసమే ఊరూరా సందర్శనలు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అన్నారు. గురువారం మండలంలోని ధరావతండాలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిఝాన్సీరెడ్డి పల్లెబాటలో భాగంగా గ్రామ సందర్శన చేసి పలు సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గడువు ముగిసినందున పల్లెల్లో నెలకొన్న అపరిష్కృత సమస్యల కృషికి తోడ్పాటు అందిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రవీందర్, ఎస్టీ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు. సజ్జన్‌నాయక్, రెడ్డిరాజుల రమేష్, లక్ష్మణ్, రామచంద్రునాయక్, యాకస్వామి, వెంకన్న, బిచ్చానాయక్ పాల్గొన్నారు.



కొడకండ్ల: మాట్లాడుతున్న సురేష్ నాయక్

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

కొడకండ్ల: కాంగ్రెస్ ప్రభుత్వతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. గురువారం పెద్దబాయితండాలో నిర్వహించిన గ్రామ సదస్సులో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన గ్రామ పంచాయతీ పరిధిలోని సమస్యలు తెలుసుకొని చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డిల సహకారంతో పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు గ్రామాభివృద్ధిలో కలిసి రావాలని ఆయన కోరారు. నాయకులు సోమనర్సయ్య, అంజయ్య, ఖలీం, రవీందర్, సునీల్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, భిక్షపతి, శ్రీనివాస్, రాంకోటి తదితరులు పాల్గొన్నారు.

గుప్త నిధుల కోసం తవ్వకాలు



గుప్తనిధుల కోసం ఆలయంలో చేపట్టిన తవ్వకాలు

చిల్పూరు: నష్కల్ సమీపాన ఉన్న పురాతన రామలింగేశ్వరస్వామి సీతారామ ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టారు. గ్రామానికి చెందిన కొందరు గురువారం ఆలయం వైపు వెళ్లగా మట్టి కుప్పలు కనిపించడంతో లోపలికి వెళ్లి పరిశీలించగా లోతుగా గుంత కనిపించింది. విషయాన్ని మాజీ సర్పంచ్ కర్ణకంటి స్వప్నవెంకటేష్, మాజీ ఎంపీటీసీ పాశం శిరీషసురేష్, బీజేపీ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్, గుంజే రఘుపతిలకు తెలియజేశారు. వారంతా పరిశీలించి రాత్రి సమయంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు చేస్తున్నట్లు గుర్తించారు.

పాఠశాలల పని విధానం మెరుగుపడాలి



జఫర్‌గఢ్ మోడల్ స్కూల్ తనిఖీలో జేడీ సరోజినీదేవి

జఫర్‌గఢ్: పాఠశాలల పని విధానం మరింత మెరుగుపడాలని మోడల్ స్కూల్ స్టేట్ జాయింట్ డైరెక్టర్ సరోజినీ దేవి అన్నారు. స్థానిక ప్రభుత్వ మోడల్ స్కూల్‌ను ఆమె గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఉదయం అకాడమిక్ మానిటరింగ్ అధికారి మంజరితో కలిసి స్కూల్‌కు చేరుకున్న ఆమె.. ఉచిత పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం, మధ్యాహ్నం భోజనం, పాఠశాల పరిశుభ్రత తదితర విషయాలను పరిశీలించారు. ఉపాధ్యాయులతో చర్చించి పలు సూచనలు చేశారు. విద్యాబోధన విషయంలో అంకితభావంతో పనిచేయాలని కోరారు. అనంతరం టెన్త్, ఇంటర్ విద్యార్థులతో మాట్లాడారు.

ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం



పనులను పరిశీలిస్తున్న ఆలయ కమిటీ, పంచాయతీ సిబ్బంది

నర్మెట: మండలకేంద్రంలోని కాకతీయుల కాలంనాటి అతి పురాతన శివాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. కాగా, స్థానికుడైన గంగం నర్సింహారెడ్డి గ్రామస్తుల సూచనమేర గత ఐదేళ్ల క్రితం ఆలయ నిర్మాణ పనులు చేపట్టి ప్రధాన ఆలయ నిర్మాణం, గర్భగుడి గోపురం పనులను కొంతమేర పూర్తిచేశారు. అనంతరం పలు కారణాలచేత పనులు నిలిచిపోయాయి. ఈ క్రమంలో గురువారం పునర్నిర్మాన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారసత్వ సంపదను కాపాడుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్, బిల్ కలెక్టర్ చిర్ర వెంకట్‌రెడ్డి ఆలయ పునర్‌నిర్మాణ పనులను పరిశీలించి విషయాలు అడిగి తెలుసుకున్నారు. కమిటీ సభ్యులు బాలయ్య, శ్రీధర్, కిరణ్ కుమార్, అశోక్, సిద్దయ్య, మహేందర్, పాల్గొన్నారు.